# రైతు వేదికలు నిరుపయోగం

- నిధులు మంజూరులో తాత్సారం
- చుట్టపు చూపుగా వస్తున్న ఏఈఓలు
- పట్టించుకోని వ్యవసాయ శాఖ



రామవరం రైతు వేదిక

**అక్కన్నపేట(హుస్నాబాద్):** పంటల సాగుపై రైతులకు సలహాలు, సూచనలు ఇచ్చేందుకు నిర్మించిన రైతు వేదికలు నిరుపయోగంగా మారుతున్నాయి. ఐదు వేల హెక్టార్లకు ఒక్కొక్క క్లస్టర్ చొప్పున ఆయా క్లస్టర్ల వారీగా రూ.లక్షలు ఖర్చు చేసి రైతు వేదికలు నిర్మించారు. వాటి నిర్వహణను వ్యవసాయ అధికారులు పట్టించుకోలేదు. దీనికి తోడు కొత్తగా వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం సైతం నిధులు మంజూరు చేయక పోవడంతో ఇవి నిరుపయోగంగా మారాయి. సిద్దిపేట జిల్లాలో సుమారుగా 126 రైతు వేదికలు నిర్మించారు. మొదట్లో వ్యవసాయశాఖ అధికారులు రైతులకు ప్రతీ వారం శిక్షణ తరగతులు నిర్వహించారు. రెండేళ్లుగా వ్యవసాయశాఖ శిక్షణ తరగతులు సైతం కరువయ్యాయి. ఏఈఓలు రైతు వేదికలకు చుట్టపుచూపుగా వచ్చి పోతున్నారు.

**నిర్వహణ కరువు**

రైతు వేదికల నిర్వహణ కోసం ప్రభుత్వం నెలకు రూ.9వేల చొప్పున నిధులు ఇస్తున్నట్లు ప్రకటించింది. రైతు వేదికల శుభ్రతో పాటు కరెంటు బిల్లు, స్టేషనరీ, రైతు బంధు, రైతుబీమా ఆన్‌లైన్ ఖర్చుల నిమిత్తం నిధులు ఉపయోగించాలని ఆదేశించింది. గతంలో ఒక సారి ఐదు నెలలకు సంబంధించి రూ.45వేలు విడుదల చేశారు. ఈ నేపథ్యంలో అక్కన్నపేట మండలంలో అంతక్కపేట, అక్కన్నపేట, జనగామ, మల్లంపల్లి, పోతారం(జే), రామవరం గ్రామాల్లో రైతు వేదికలను నిర్మించారు. ప్రభుత్వం నుంచి నిధులు జమ కాకపోవడంతో ఆయా రైతు వేదికల ఆవరణలో చెత్త పేరుకుపోతోంది, రైతు వేదికల ఆవరణలో నాటిన మొక్కలు సైతం వడలి పోతున్నాయి. దాదాపు ఏడాది నుంచి నిధులు ఇవ్వకపోవడంతో రైతు వేదికల నిర్వహణ తమకు భారంగా మారిందని పలువురు ఏఈఓలు వాపోతున్నారు. రైతు వేదిక నిరుపయోగంగా మారడంతో ఆకతాయిలకు అడ్డగా మారింది.

### నిధులు రావడం లేదు

రైతు వేదికల నిర్వహణకు ప్రభుత్వం నుంచి నిధు లు రావడం లేదు. హుస్నాబాద్ నియోజకవర్గానికి ఒక రైతు వేదికలో ప్రతీ మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు నేస్తం కార్యక్రమం నిర్వహిస్తున్నాం. మొక్కలు ఎండిపోవకుండా గ్రామపంచాయతీ వారే చర్యలు తీసుకుంటున్నారు.

– నాగరాజు, ఏఓ,
అక్కన్నపేట మండలం

# రైతు సమస్యలు పరిష్కరించండి

ఎంపీపీ లత



మాట్లాడుతున్న ఎంపీపీ లత

**వర్గల్(గజ్వేల్):** వ్యవసాయ శాఖ అధికారులకు రైతులకు అందుబాటులో ఉండడం లేదని రైతుల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని.. వారి సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలసి ఎంపీపీ లత అన్నారు. సోమవారం వర్గల్ మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు మాట్లాడుతూ.. వేసవిలో తాగు నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచామని వైద్యాధికారిణి డాక్టర్ హరిత తెలిపారు. పదోతరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించామని ఎంఈఓ సునీత వివరించారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ సభ్యుడు బాలమల్లు యాదవ్, ఎంపీడీఓ విజయలక్ష్మి, తహసీల్దార్ బాలరాజు, ఎస్‌ఐ శివకుమార్, విద్యుత్, పీఆర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు సంతోశ్‌కుమార్, పాష, శ్రీధర్, ఐసీడీఎస్, ఉద్యాన తదితర శాఖల సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# పదేళ్లలో బీజేపీ చేసింది శూన్యం

టీపీ జేఏసీ నాయకులు

**సిద్దిపేటకమాన్:** స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, సమానత్వం, మత సామరస్యం కోసం కృషి చేద్దామని తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు అన్నారు. సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో సోమ వారం టీపీజేఏసీ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పదేళ్ల పాలనలో బీజేపీ ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. మత సామరస్యానికి పాటుపడి ఫాసిజంను ఓడించాలన్నారు. ప్రజలను చైతన్యం చేయాలని అన్నారు. సమావేశంలో టీపీ జేఏసీ కన్వీనర్ వెంకటనారాయణ, ప్రొఫెసర్ సోమనారాయణ, న్యాయవాది బాబురావు, విజయ్, బాలేశ్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# ‘కారు’దిగి కాంగ్రెస్‌లోకి..

- పాలనకు ఆకర్షితులై చేరికలు
- డీసీసీ అధ్యక్షుడు నర్సారెడ్డి


వర్గల్ : విష్ణువర్ధన్ రెడ్డిని పార్టీలోకి ఆహ్వానిస్తున్న నర్సారెడ్డి

**కొండపాక(గజ్వేల్):** సంక్షేమ పథకాలకు ఆకర్షితులై స్వచ్ఛందంగా కాంగ్రెస్‌లో చేరుతున్నారని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి అన్నారు. కుకునూరుపల్లి మండల పరిధిలోని కోనాయిపల్లికి చెందిన బీర్ఎస్ నాయకులు తిరుపతిరెడ్డి, ఉపేందర్‌గౌడ్, సాయిరెడ్డి, అంజిగౌడ్ తదితరులు హస్తం గూటికి చేరారు. కాంగ్రెస్ మెదక్ లోక్‌సభ అభ్యర్థిగా నీలం మధు విజయానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో హౌజింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ భూంరెడ్డి, రుషీ, నరేశ్, దేవానందం, రమేశ్, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**హస్తం గూటికి మాజీ సర్పంచ్**

**వర్గల్(గజ్వేల్):** మండల పరిధిలోని గిర్మాపూర్ మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డి సోమవారం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. డీసీసీ అధ్య క్షుడు, మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సందీప్‌రెడ్డి, సీనియర్ నాయకులు తోట ముత్యాలు, శ్రీరాంనర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనతోనే పేదల సంక్షేమం


కొండపాక: ప్రచారంలో దేవేందర్‌రెడ్డి తదితరులు


సిద్దిపేట కమాన్: 37వ వార్డులో ఇంటింటి ప్రచారం

డీసీసీబీ చైర్మన్ దేవేందర్‌రెడ్డి

**కొండపాక(గజ్వేల్):** ప్రజాపాలనతోనే పేదల సంక్షేమం సాధ్యమని డీసీసీబీ చైర్మన్ దేవేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన కాంగ్రెస్ లోక్‌సభ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా ఇంటింటి ప్రచారం చేపట్టారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఐదునెలల్లోనే సంక్షేమ పథకాలు అందిస్తోందని వివరించారు. కేంద్రంలోనూ ఇండియా కూటమి గెలిస్తే ఇందిర రాజ్యంలో మరింత సుపరిపాలన అందుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు కనకరాంలు, స్వామి, కనకయ్య, భాస్కర్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

**మెదక్ నుంచి మధును గెలిపిద్దాం**

**సిద్దిపేటకమాన్:** కాంగ్రెస్ పార్టీ మెదక్ లోక్‌సభ అభ్యర్థిగా నీలం మధును గెలిపించుకుందామని కౌన్సిలర్ సాకి బాల్‌లక్ష్మీ ఆనంద్ అన్నారు. సోమ వారం ఆమె పట్టణంలోని 37వ వార్డులో పార్టీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి మధు, నర్సింలు, శ్రీనివాస్, మల్లేశం, పరుశరాములు, మధు, చైతన్య, ప్రసాద్, శ్రీకాంత్, బాబు తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి**

**మర్కూక్(గజ్వేల్):** కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి అన్నారు. సోమవారం బీఆర్ఎస్ నుంచి పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి నర్సిరెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా డీసీసీ మాట్లాడుతూ.. గజ్వేల్‌లో కాంగ్రెస్‌కు గత వైభవం వస్తోందని.. గులాబీ, కమలాలకు డిపాజిట్ దక్కే అవకాశమే లేదన్నారు. బీఆర్ఎస్ రైతు సమన్వయ సమితి మర్కూక్ మండల మాజీ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు మహేశ్‌రెడ్డి, స్వామితో పాటు మరో 20 హస్తం గూటికి చేరారు. మాజీ సర్పంచ్ నర్సింలు, శ్రీనివాస్ యాదవ్, బీర్సల్‌సింగ్, ఐలేని యాదవ్, రవి, లింగ భాస్కర్, ఆంజనేయులు, సాయిలు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**కోడ్ ముగిసిన వెంటనే పథకాల అమలు**

**కొమురవెల్లి(సిద్దిపేట):** ఎలక్షన్ కోడ్ ముగిసిన వెంటనే రుణమాఫీ, ఆరు గ్యారంటీలు శరవేగంగా అమలవుతాయని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్ అన్నారు. సోమవారం కాంగ్రెస్ లోక్‌సభ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్ రెడ్డికి మద్దతుగా మర్రిముచ్చాల, గురువన్నపేట ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి, మర్రిముచ్చాల గ్రామ అధ్యక్షుడు నవీన్, రవి, శ్రీనివాస్ గౌడ్, భిక్షపతి, సత్తయ్య, ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**కొండాపూర్‌లో ఎన్నికల ప్రచారం**

**మిరుదొడ్డి(దుబ్బాక):** కాంగ్రెస్ మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా కాంగ్రెస్ మిరుదొడ్డి మండల నాయకులు కొండాపూర్‌లో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. హస్తం గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ అభ్యర్థి మధును భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో దుబ్బాక కాంగ్రెస్ యూత్ నాయకుడు చెన్నై భూపాల్ గౌడ్, మండల అధ్యక్షుడు రాజేష్, మాజీ సర్పంచ్‌లు కనకారెడ్డి, కిష్టయ్య, మండల నాయకులు హర్షద్, ఏదుల్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి ఓటేయండి


ఉపాధి హామీ కూలీలను ఓటేయాలని కోరుతున్న నాయకులు

**మర్కూక్(గజ్వేల్):** బీఆర్ఎస్ గ్రామాల్లో చేసిన అభివృద్ధిని చూసి ఓటేయాలని ఎంపీపీలు పాండుగౌడ్‌కృష్ణ యాదవ్, వైస్ ఎంపీపీ బాల్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు మంగమ్మ, బీఆర్ఎస్ బీసీసెల్ అధ్యక్షుడు కనకయ్య అన్నారు. సోమవారం మండలంలోని అంగడి కిష్టాపూర్ గ్రామంలో ఇంటింటికి ప్రచారం చేశారు. అనంతరం ఉపాధిహమీ కూలీలవద్దకు వెళ్లి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు లక్ష్మి, మంజుల, ఎంపీటీసీ నరేందర్, ఉప సర్పంచ్ కొండల్‌రెడ్డి, సీనియర్ నాయకులు రాందాస్‌గౌడ్, సంతోశ్‌రెడ్డి పాల్గొన్నారు.

## రాష్ట్రంలో మెజారిటీ స్థానాలు

కాంగ్రెస్ మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి అర్షద్

**సిద్దిపేటకమాన్:** రాష్ట్రంలో 16 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీలు గెలవబోతున్నారని.. మెదక్ నుంచి నీలం మధును భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి అర్షద్ అన్నారు. సోమవారం ఆయన సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదేళ్ల పాలనలో మోదీ చేసిందేమీ లేదని ఆరోపించారు. పేదల అభ్యున్నతికి పాటుపడే కాంగ్రెస్‌కు ఓటేసి మధును పార్లమెంట్‌కు పంపాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సాయిప్రతాప్, జునేద్, ముస్తాక్ పాల్గొన్నారు.

## రఘునందన్‌ను గెలిపిద్దాం

బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ మహేశ్

**గజ్వేల్‌రూరల్:** లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ మెదక్ అభ్యర్థి రఘునందన్‌రావును భారీ మెజార్టీతో గెలిపించుకుందామని పార్టీ గజ్వేల్ అసెంబ్లీ కోకన్వీనర్ బందారు మహేశ్ అన్నారు. మండల పరిధిలోని గిరిపల్లిలో సోమవారం బీజేపీ మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావుకు మద్దతుగా బీజేపీ గజ్వేల్ మండలశాఖ అధ్యక్షుడు అశోక్‌గౌడ్‌తో కలిసి ఉపాధి పనులు చేపడుతున్న ప్రాంతంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నాయకులు వెంకటేష్‌గౌడ్, నవీన్, స్వామి, కుమార్‌గౌడ్ శ్రీకాంత్, ఆనంద్‌గౌడ్ అభి, నరేశ్, రజనీకాంత్, శంకర్‌గౌడ్, ధర్మేందర్ పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే చర్యలు

**గజ్వేల్‌రూరల్:** రైతులకు నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే చర్యలు తప్పవని గజ్వేల్ ఏడీఏ బాబునాయక్ హెచ్చరించారు. పట్టణంలోని విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో సోమవారం గజ్వేల్ మండల వ్యవసాయాధికారి నాగరాజుతో కలిసి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. విత్తనాల నిల్వలు, స్టాక్ రికార్డులను పరిశీలించారు. అనంతరం బాబునాయక్ మాట్లాడుతూ.. డీలర్లు నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మిన, అధిక ధరలకు విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రైతులు విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను కొనుగోలు చేసేప్పుడు తప్పక రశీదులు తీసుకోవాలని సూచించారు.


గజ్వేల్‌లోని ఓ దుకాణంలో వ్యవసాయాధికారులు తనిఖీలు

# ఆరు గ్యారెంటీలతో ఆగమయ్యాం

బీఆర్ఎస్ నాయకురాలు కత్తి కార్తీక

**దుబ్బాకటౌన్:** కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీ స్కీంల హామీలను తుంగలో తొక్కిన కాంగ్రెస్‌ను ఇంకా నమ్మమని ప్రజలు ముక్తకంఠంగా అంటున్నారని బీఆర్ఎస్ నాయకురాలు కత్తి కార్తీక వెల్లడించారు. సోమవారం ఆమె మున్సిపల్ పరిధిలోని 14వ వార్డులో వెంకట్రామిరెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ వనితారెడ్డి, కౌన్సిలర్ యాదగిరి, నాయకులు చందు, ప్రభాకర్, శ్రీను పాల్గొన్నారు.

**‘కారు’కు ఓటేసి సారుకు కానుకగా ఇద్దాం**

**మద్దూరు(హుస్నాబాద్):** కాంగ్రెస్ పాలనలో విఫలమైందని బీఆర్ఎస్ దుళ్మిట్ట అధ్యక్షుడు మంద యాదగిరి అన్నారు. సోమవారం మండల పరిధిలోని కొండాపూర్‌లో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ.. కారు గుర్తుకు ఓటేసి క్యామ మల్లేశ్‌ను పార్లమెంట్‌కు పంపించి మాజీ సీఎం కేసీఆర్‌కు కానుకగా ఇద్దామన్నారు. కాంగ్రెస్ పాలనలో విద్యుత్, తాగు, సాగు నీరు అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. పార్లమెంట్‌లో తెలంగాణ గళం వినిపించాలంటే బీఆర్ఎస్ భువనగిరి లోక్‌సభ అభ్యర్థి క్యామ మల్లేశంను భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.


ఇస్తారాకులు తయారు చేస్తూ కత్తి కార్తీక ప్రచారం

**మున్సిపాలిటీలో ముమ్మర ప్రచారం**

**సిద్దిపేటజోన్:** మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో సోమవారం బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారంలో నిర్వహించారు. పట్టణంలోని 24 వార్డులో మున్సిపల్ చైర్మన్ మంజుల, 31 వార్డులో మున్సిపల్ వైస్ చైర్మన్ కనకరాజు, 3వ వార్డులో రేణుక తిరుమల్ రెడ్డి, 8వ వార్డులో సురేశ్, 13వ వార్డులో విశోభ, 26వ వార్డులో ప్రవీణ్, 28వ వార్డులో మల్లికార్జున్, 40వ వార్డులో సాయి ఈశ్వర్, 41వ వార్డులో సుందర్, 42వ వార్డులో శోభారాణి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరారు.

## క్లుప్తంగా

### భువనగిరి ఖిల్లా కిరణ్‌దే..

జెడ్పీటీసీ సభ్యుడు గిరి కొండల్‌రెడ్డి


జాలపల్లిలో జెడ్పీటీసీ ఇంటింటి ప్రచారం

**మద్దూరు(హుస్నాబాద్):** భువనగిరి ఖిలాపై కాంగ్రెస్ జెండా ఎగురవేద్దామని జెడ్పీటీసీ సభ్యుడు గిరి కొండల్‌రెడ్డి అన్నారు. సోమవారం దూల్మిట్ట మండల పరిధిలోని జాలపల్లి లో లోక్‌సభ భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాపాలన అందిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపిద్దామన్నారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ జనగామ నియోజకవర్గ ఇంచార్జి భవానిరెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చెట్కూరి కమలాకర్ యాదవ్, మండల అధ్యక్షుడు సాయిలు తదితరులు పాల్గొన్నారు.

### బీజేపీలోకి యువత చేరిక


బీజేపీ నేతల బైక్ ర్యాలీ

**బెజ్జంకి(సిద్దిపేట):** యాదవ, రెడ్డి కులసంఘాల యువత కాషాయ కండువా కప్పుకొన్నారు. సోమవవారం వారు కరీంనగర్ ఎంపీ బండియ్ సంజయ్ కార్యాలయంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన దేవక్కపల్లి వాసులకు ఆయన కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి మహిపాల్‌రెడ్డి, అజయ్‌వర్మ, బాల్‌రెడ్డి, కమాకర్‌రెడ్డి, కిష్టారెడ్డి, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

### కరీంనగర్‌పై కాంగ్రెస్ జెండా

బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్


బెజ్జంకిలో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

**బెజ్జంకి(సిద్దిపేట):** లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమని బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లింగాల శ్రీనివాస్ అన్నారు. సోమ వారం ఆయన బెజ్జంకిలోని 9, 10 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావుకు మద్దతుగా ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్‌తోనే పేదల అభివృద్ధి సాధ్యమన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పోచయ్య, మాజీ సర్పంచ్ నర్సయ్య, ప్రధాన కార్యదర్శి మల్లేశం, శ్రీనివాస్‌రెడ్డి, ప్రభాకర్, రమేశ్ పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ వల్లే నిరుద్యోగ సమస్య**

కాంగ్రెస్ పార్టీతోనే యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని కవ్వంపల్లి యువసేన అధ్యక్షుడు కత్తి రమేశ్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ యువతను నిర్లక్ష్యం చేయడం వల్లే నిరుద్యోగ సమస్య తీవ్రమయిందన్నారు. యువత మొత్తం వెలిచాల రాజేందర్ రావుకు మద్దతుగా నిలుస్తుదన్నారు.

### క్యామకు మద్దతుగా ప్రచారం

**చేర్యాల(సిద్దిపేట):** పట్టణపరిధిలోని 4వ వార్డులో మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మరాజీవ్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేశం గెలుపు కోసం ఇంటింటి ప్రచారం చేశారు. పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈకార్యక్రమంలో వార్డు కమిటీ సభ్యులు మహ్మద్ గౌస్, గణేశ్, హరీశ్, నవీన్, మల్లయ్య, ప్రభాకర్, చింటూ పాల్గొన్నారు.

### బెల్ట్ షాపులపై దాడులు

**అక్కన్నపేట(హుస్నాబాద్):** టాస్క్ ఫోర్స్ పోలీసులు బెల్ట్‌షాపులపై దాడి చేసిన అక్రమంగా విక్రయిస్తున్న మద్యాన్ని సీజ్ చేశారు. గౌరవెల్లికి చెందిన చీకట్ల రాజయ్య దుకాణంలో 11బీర్లు, మల్లంపల్లి గ్రామంలోని 12 లీటర్ల మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు.

**ఈతారాంపల్లిలో 28 లీటర్ల మద్యం**

**వర్గల్(గజ్వేల్):** మండల పరిధిలోని సీతారాంపల్లిలో పంజాల ప్రభాకర్ తన కిరాణాషాపులో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నాడు. గౌరారం పోలీసులు, టాస్క్‌ఫోర్స్ సంయుక్త దాడి చేసి 28లీటర్ల మద్యాన్ని సీజ్ చేశారు.

**హోటల్‌లో మద్యం సీజ్**

**సిద్దిపేటకమాన్:** ఓ హోటల్‌లో అక్రమంగా నిల్వ ఉంచిన మద్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. ఈ సంఘటన సిద్దిపేట పట్టణంలో చోటు చేసుకుంది. సిద్దిపేట టూటౌన్ సీఐ ఉపేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని రేణుక నగర్‌లో రాజు తన హోటల్‌లో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అందింది. ఈ మేరకు టూటౌన్ పోలీసులు సోమవారం తనిఖీ లు చేపట్టి 5.5 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.

## సంక్షిప్త వార్తలు

◆ **చలివేంద్రం ఏర్పాటు**


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న విజేందర్

**కొమురవెల్లి(సిద్దిపేట):** మండల పరిధిలోని అయినాపూర్‌లో మాజీ సర్పంచ్ పబ్బోజు విజేందర్ తల్లిదండ్రులు రాజయ్య,అనుసూర్య ల జ్ఞాపకార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. సోమవారం చలివేంద్రాన్ని ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ.. వేసవి తీవ్రతలో ప్రజల దాహర్తిని తీర్చేందుకు ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాజేందర్ రెడ్డి, గోపాల్‌రెడ్డి, మెరుగుకృష్ణ, జయ రాములు తదితరులు పాల్గొన్నారు.

◆ **‘తెలంగాణ అంటేనే కేసీఆర్’**

**గజ్వేల్‌రూరల్:** తెలంగాణ అంటే గుర్తొచ్చేది కేసీఆరేనని, పోరాడి సాధించుకున్న ప్రత్యేక రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని గజ్వేల్ ఏఎంసీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. బీఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామ్‌రెడ్డికి మద్దతుగా సోమవారం సింగాటంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మధు, జెడ్పీటీసీ మల్లేశంతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీడుపడ్డ తెలంగాణను పచ్చబడేలా చేసింది కేసీఆరేనని గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలో ప్రజల కష్టాలు తీవ్రమవుతున్నాయన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు ప్రజల బాగోగులు పట్టించుకోకుండా ఇతర పార్టీల నాయకులకు కండువాలు కప్పే పనిలో ఉన్నారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, రాజిరెడ్డి, దయాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

◆ **‘కేంద్రంలో బీజేపీదే అధికారం’**

**తొగుట(దుబ్బాక):** కేంద్రంలో మళ్లీ బీజేపీదే అధికారమని.. మోదీ ప్రధానిగా హ్యాట్రిక్ విజ యం సాధిస్తామని పార్టీ జిల్లా ప్రధాన కార్య దర్శి విభీషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సోమ వారం ఆయన మండల పరిధిలోని గుడికందు ల గ్రామంలో కాలభైరవ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లా డుతూ.. లోక్‌సభ ఎన్నికల్లో మెదక్ నుంచి రఘునంద్‌రావు ఎంపీగా భారీ మెజార్టీ సాధిస్తారన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు పేద లను మోసం చేయడం తప్పా చేసేదేమీ లేదని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో అమలుకు సా ధ్యం కానీ హామీలిచ్చి అధికారంలోకి వచ్చార న్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు సురేందర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, శ్రీనివాస్, మల్లేశం పాల్గొన్నారు.

◆ **బాధ్యులను కఠినంగా శిక్షించండి**

**మిరుదొడ్డి(దుబ్బాక):** వాటర్ ట్యాంకర్ విషయంలో అధికారులకు ఫిర్యాదు చేస్తే తట్టుకోలేని బీఆర్ఎస్ నాయకులు బీజేపీ నాయకులపై దాడి చేయడం సరికాదని పార్టీ జిల్లా కార్యదర్శి మద్దెల రోశయ్య ఆరోపించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. మాజీ సర్పంచ్ రాములు, ఎంపీటీసీ భర్త ధర్మారం మల్లయ్య బీజేపీ నాయకుడు బయ్యారం రమేష్‌పై దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. తప్పును పక్కదోవ పట్టించడానికి ఎంపీటీసీ భర్త మల్లయ్యతో అట్రాసిటీ కేసు పెట్టించారన్నారు. పోలీసులు ఎన్నికల అధికారులు దర్యాప్తు చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు దేవరాజు, నాయకులు శ్రీనివాస్, మల్లేశం, సదానందరెడ్డి, కరుణాకర్, కనకరాజు, రమేష్, కిషన్, ఎల్లం పాల్గొన్నారు.

◆ **కులం పేరుతో దూషించిన వారిపై కేసు**

**మిరుదొడ్డి(దుబ్బాక):** కులం పేరుతో దూషించి దాడి చేసిన బీజేపీ నాయకులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు తోట కమలాకర్‌రెడ్డి, సూకూరి లింగం, మహేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం వారు మాట్లాడుతూ... బీఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి రోడ్ షో సందర్భంగా ఎంపీటీసీ-2 ధర్మారం లక్ష్మీ భర్త మల్లయ్యపై బీజేపికి చెందిన బయ్యారం రమేష్ కులం పేరుతో దూషిస్తూ దాడికి పాల్పడినట్లు తెలిపారు. కులం పేరుతో దూషించి దాడి చేసిన రమేష్‌పై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరుతూ మిరుదొడ్డి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాములు, మాజీ ఉప సర్పంచ్ కనకయ్య, ఎంపీటీసీ మాజీ సభ్యుడు స్వామి, నాయకులు బాబు, మల్లయ్య, రాములు, వెంకట్, అంజిరెడ్డి, కుమార్, శేఖర్, నర్సింహులు, రాజయ్య పాల్గొన్నారు.

◆ **ఇంటింటికీ బీజేపీ ప్రచారం**

**కొండపాక(గజ్వేల్):** మండల పరిధిలోని దుద్దెడలో బీజేపీ మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావు మద్దతుగా సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.